క్లుప్తంగా

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సురేష్

శ్రీకాకుళం అర్బన్: లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో మంగళవారం పొన్నాడ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ ఆధ్వర్యంలో సుమారు 180 మందికి బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, సన్‌రైజ్ వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

విజయగణపతికి ప్రత్యేక పూజలు



స్వామివారికి హారతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్ శర్మ, సూర్యనగేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ఘనంగా ఈశ్వరాంబ వారోత్సవాలు



బాలవికాస్ చిన్నారులను అభినందిస్తున్న సమితి సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని సత్యసాయి సేవా సమితి పెద్దమందిరంలో ఈశ్వరాంబ వారోత్సవాల సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. చిన్న కొంగరాం గ్రామానికి చెందిన బాలవికాస్ చిన్నారులు భక్త ప్రహ్లాద నాటిక ప్రదర్శించారు. కార్యక్రమంలో సమితి భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు అంధవరపు ప్రసాద్, సేవాదళ్ కో–ఆర్డినేటర్ సూర రామచంద్రరావు, బాలవికాస్ గురువులు గోవిందమ్మ, సుగుణమ్మ, పల్లవి, సునీత, చిన్న కొంగరాం కన్వీనర్ బి.టి.రాజు పాల్గొన్నారు.

షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతీపేటలోని రాజరాజేశ్వరీ లలితా మహా త్రిపుర సుందరి దేవీ పీఠంలో షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు జరిపి అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కూటమి పార్టీలకు బుద్ధి చెప్పాలి



మాట్లాడుతున్న నాయకులు

జి.సిగడాం: బీసీ నియోజకవర్గంగా ఉన్న ఎచ్చెర్ల ప్రజలకు టీడీపీ, జనసేన, బీజేపీతో కూడిన కూటమి తీవ్ర అన్యాయం చేసిందని బీజేపీ సీనియర్ నాయకుడు సువ్వారి సన్యాసిరావు, విజయనగరం పార్లమెంటరీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దంతినాడ అప్పలాచారి అన్నారు. ఈ మేరకు బీజేపీలో ఉంటూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సువ్వారి రమ్యకు మద్దతుగా మంగళవారం పెంట, నాగులవలస ఆనందపురం, చెట్టుపొదిలాం, ఎస్‌పీఆర్‌పురం, పాలఖండ్యాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సువ్వారి రాజేష్, రామచంద్రరావు పాల్గొన్నారు.

నేటితో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తి

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం 131 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇప్పటి వరకు 1736 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. బుధవారంతో ఓటింగ్ ముగియనుంది. జిల్లా ఉపాధి కల్పనాధికారి సుధ, తహశీల్దార్ లక్ష్మి ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షించారు.

వంతెన వచ్చే.. కష్టాలు తీరె..



నేడు

జగనన్న ప్రభుత్వ హయాంలో పూర్తయిన వంతెన



నాడు

టీడీపీ హయాంలో గెడ్డలో దిగి ప్రయాణం చేయాల్సిందే.. (ఫైల్)

పెనసాం–నిమ్మలవలస గెడ్డపై వంతెన కట్టాలని ఎన్నిసార్లు వేడుకున్నా టీడీపీ పాలకులు పట్టించుకోలేదు. దీంతో జి.సిగడాం, చీపురుపల్లి మండలాల పరిధిలోని పదుల సంఖ్యలో గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇక తామ పరిస్థితి మారదంటూ నిట్టూర్చిన వేళ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావడంతో వీరి కష్టాలకు తెరపడింది. స్థానిక ఎచ్చెర్లఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కృషితో వంతెన అందుబాటులోకి రావడంతో గ్రామస్తులకు ప్రయాణ కష్టాలు తీరాయి.

–జి.సిగడాం

ఫలించిన కల

వంతెన ప్రాంతం
చీపురుపల్లి మండలం నిమ్మలవలస– జి.సిగడాం మండలం పెనసాం
నిధుల వ్యయం: రూ.3.50 కోట్లు

కృషి చేసినది
వైఎస్సార్ సీపీ పాలనలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కృషితో..

ప్రయోజనం
రెండు మండలాల పరిధిలో పదుల సంఖ్యలో గ్రామాల ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తప్పాయి. గతంలో గెడ్డలో దిగి రాకపోకలు సాగించాల్సి వచ్చేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వంతెన అందుబాటులోకి రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వైఎస్సార్ సీపీ విజయాన్ని కుట్రలతో అడ్డుకోలేరు

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం : పేదలకు అందాల్సిన మూడు సంక్షేమ పథకాలను ఈసీ నిలిపివేయడం చూస్తుంటే టీడీపీ అధినేత చంద్రబాబు డైరెక్షన్‌లో ఈసీ పనిచేస్తున్నట్లుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేద వర్గాల పట్ల చూపిస్తున్న వివక్ష వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.610 కోట్ల నిధులు ఆగిపోయాయని చెప్పారు. రైతులకు రూ.847 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు వారి ఖాతాల్లో జమ కాకుండా అడ్డుకున్నారని దుయ్యబట్టారు. దాదాపు 7 లక్షల మంది పేద రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకపోతే రైతులు పంట ఎలా వేసుకుంటారని ప్రశ్నించారు. పాత పథకాలను కూడా అడ్డుకోవడం తగదన్నారు. అమల్లో ఉన్న పథకాలకు ఎన్నికల కోడ్ వర్తించదని తెలిసినా ఈసీ మాత్రం నిబంధనలను పట్టించుకోకుండా చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. కుట్రలు కుతంత్రాలతో వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆడ్డుకోలేరని అన్నారు.

శాంతియుత ఎన్నికలకు సహకరించండి



మాట్లాడుతున్న సీఐ సన్యాసినాయుడు

గార: సార్వత్రిక ఎన్నికలు శాంతియుతంగా జరిపేందుకు అందరూ సహకరించాలని శ్రీకాకుళం ఒకటో పట్టణ సీఐ ఎల్.సన్యాసినాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆరంగిపేటలో అవగాహన సమావేశం నిర్వహించారు. పాతకక్షలతో గొడవలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ కె.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

ధర్మాన చొరవతోనే మార్కెట్‌కు మహర్దశ

శ్రీకాకుళం:

నగరంలోని పొట్టి శ్రీరాములు కూరగాయల మార్కెట్ అభివృద్ధి మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతోనే జరిగింది. 2001లో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు శ్రీకాకుళంలో పర్యటించిన సందర్భంగా రూ.కోటి ఖర్చుతో ఆధునీకరిస్తానని బహిరంగంగా ప్రకటించి అమలు చేయలేదు. 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డికి మార్కెట్ దుస్థితిని అప్పటి శ్రీకాకుళం ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు వివరించగా తక్షణమే రూ.4కోట్లు విడుదల చేశారు. ఏడాదిన్నరలోనే ఆధునీకరణ పనులు పూర్తి చేశారు. దీంతో మార్కెట్‌కు వచ్చే కొనుగోలుదారులకు, వ్యాపారులకు అన్ని సౌకర్యాలు సమకూరాయి. తర్వాత వచ్చిన పాలకులు మార్కెట్‌ను పట్టించుకోవడం మానేశారు. మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే మార్కెట్ రూపురేఖలు మారాయి. పాత బస్టాండ్‌తో పాటు మార్కెట్ పరిసరాల్లో సుమారు 2.5 కిలోమీటర్ల రోడ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇందుకు రూ.2కోట్లు వెచ్చించారు. కూరగాయల మార్కెట్‌తో పాటు పరిసరాలు దివంగత వైఎస్సార్, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మంత్రి ధర్మాన పాలనలోనే అభివృద్ధి చెందాయని స్థానికులు చెబుతున్నారు.



పొట్టి శ్రీరాములు పెద్దమార్కెట్

పేరు మార్చుతామనడంపై అభ్యంతరం..

కూరగాయల మార్కెట్‌ను అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో పిలుస్తారు. వర్తకుల్లో అధిక శాతం మంది వైశ్యులు ఉండటంతో అదే వర్గానికి చెందిన పొట్టి శ్రీరాములు కావటంతో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు కారణమైన పొట్టి శ్రీరాములు పేరుతో పిలవటం ఆయనకు ఇచ్చిన గుర్తింపు, గౌరవంగా చెప్పుకోవచ్చు. దీనిపై అవగాహన, ఆలోచన లేని శ్రీకాకుళం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి గొండు శంకర్ ఇటీవల మార్కెట్‌కు అంధవరపు తవిటయ్య పేరు పెడతామని, దీనిపై ఇప్పటికే చంద్రబాబుతో మాట్లాడామని చెప్పటం పట్ల వైశ్యవర్గాల్లోనే అనేక విమర్శలు, వ్యతిరేకతలు వినిపిస్తున్నాయి. రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసి పొట్టి శ్రీరాములు పేరును మారుస్తామని గొండు ప్రకటించటంపై అన్ని వర్గాల వారి నుంచి వ్యతిరేకత వస్తోంది.

చంద్రబాబును ప్రజలు నమ్మరు

● ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్



ఎచ్చెర్ల క్యాంపస్: ఇబ్రహింబాద్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: పేదలను శత్రువులుగా చూసే చంద్రబాబును ప్రజలు నమ్మరని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండలం ఇబ్రహింబాద్, పూడివలస, తమ్మినాయుడుపేట, కుశాలపురం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వర్షంలో సైతం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థతో లబ్ధిదారుల ఇంటికే పథకాలు చేరాయన్నారు. నవరత్నాలు అమలతో పేదలు బతుకుల్లో వెలుగులు వచ్చాయని చెప్పారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, రాష్ట్ర ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బల్లాడ హేమమాలినీరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, నాయకులు జరుగుళ్ల శంకరరావు, బల్లాడ జనార్దనరెడ్డి, ఎన్ని ధనుంజయ, సీపాన ఎర్రన్నాయుడు, సూర అప్పారావు, పంచాది నరసింహమూర్తి, వావిలపల్లి అప్పారావు, సనపల సూరిబాబు, గురుగుబెల్లి రామచంద్రరావు, జరుగుళ్ల కృష్ణారావు, పైడి త్రిమూర్తులు, వెంకన్నగారి శ్రీను, పైడి మురళి, పైడి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ పాలిశెట్టి మధుబాబు కోరారు. లావేరు మండలం తామాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు దండా హరీష్, మునకాల రాంబాబు, మారం అప్పన్న, అసిరినాయుడు, కొమ్ము వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలంలోని గెడ్డకంచరాంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా కార్యదర్శి నక్క హేమలత, ఎంపీటీసీ పరసరాపు మంగమ్మ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా గొర్లె కిరణ్, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పరసరాపు శ్రీనివాసరావు, లక్ష్మణరావు, రమణ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని సంతసీతారాంపురంలో వైఎస్సాస్ సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు వివరించారు.



ఎచ్చెర్ల క్యాంపస్: తమ్మినాయుడుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిరణ్



ఎచ్చెర్ల క్యాంపస్: ప్రచారానికి హాజరైన ఇబ్రహింబాద్ గ్రామస్తులు



ఎచ్చెర్ల: తామాడలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



జి.సిగడాం: గెడ్డకంచరాంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి నక్క హేమలత



జి.సిగడాం: గదబపేటలో ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు



ఎచ్చెర్ల క్యాంపస్: సంతసీతారాంపురంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జోరువానలోనూ.. ధర్మాన ప్రచార హోరు



అంధవరపు తవిటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

● మద్దతుగా పోటెత్తిన గుజరాతీపేట వరం వీధి వాసులు
● జనాన్ని చూసి నిర్వెరపోయిన టీడీపీ వలస నేతలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గుజరాతీపేటలో నాయకులు నన్ను వదిలివెల్లినా.. జోరు వానను సైతం లెక్కచేయకుండా వైఎస్సార్‌సీపీపై మీరు చూపిస్తున్న అభిమానం మరువలేనిదని రెవెన్యూ శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గుజరాతీపేటలోని వరంవీధిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే అంధవరపు తవిటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం స్థానికులు పూలవర్షం కురిపించి, మహిళలు హారతులిచ్చి తిలకాలు దిద్ది ధర్మానపై అభిమానాన్ని చాటుకున్నారు.

మీరంతా నావెంటే: ధర్మాన

ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో మరోసారి విజయ దుందుభి మోగించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. మోసకారి చంద్రబాబు దొంగ హామీలతో ఓట్లు అడుగుతున్నారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని కోరారు. అందరి జీవితాలు సంతోషంగా సాగాలన్నా, భావితరాల భవిష్యత్ బాగుండాలన్నా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే కొనసాగాలన్నారు. ఏది అమలు చేయగలమో అదే జగన్ మేనిఫెస్టోలో ఉంటుందన్నారు. చంద్రబాబు ఊసరవెల్లి వేషాలు 2014లోనే తెలిసిపోయాయని చెప్పారు. టీడీపీ హయాంలో మార్కెట్ ఎలా ఉండేది.. ? ఇప్పుడెలా మారిందో మీ అందరికి తెలుసునన్నారు. ఎంపీగా తిలక్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్, వెంకట్, అంధవరపు శ్రీనివాసరావు, అంధవరపు కొండబాబు, టి.కామేశ్వరి, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, మండవల్లి రవి, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, ఊన్న నాగరాజు, సీజు, వై.గాయత్రి, గుంట జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం క్రైమ్ : ఎటువంటి మధ్య వర్తిత్వం లేకుండా ప్రజలకు నేరుగా పథకాలను గౌరవంగా అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్సీ ప్రభుత్వానిదేనని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. రూరల్ మండలం పెద్దపాడు పంచాయతీలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగల ముఠాకు నాయకత్వం వహిస్తున్న చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టించేలా టైటిలింగ్ యాక్టుపై ఈనాడు రామోజీరావుతో కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పెద్దపాడు ప్రజలు తనను గెలిపించి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రి పీఠమెక్కేలా ఆశీర్వదించాలని కోరారు. పెద్దపాడు పెద్దలు తనపై చేస్తున్న విమర్శలకు ప్రతివిమర్శలు తాను చేయబోనని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో పెద్దపాడు వైఎస్సార్సీపీ నాయకులు గుర్రు రవియాదవ్, నక్క దేవానంద్ యాదవ్, బాగు దశరథయాదవ్, కలగదండు ఈశ్వరరావు, కలగ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ నగరంలోని బ్యాంకర్స్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పాలనకు.. టీడీపీ మోసాలకు గల తేడాను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావును, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పాలకొండ రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బూటకాల బాబును నమ్మవద్దని, ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావును మళ్లీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మండవిల్లి రవి, సిజ్జు, బిర్లంగి రామ్మోహన్‌రావు, మహిబుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి గూనపాలెంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిళలకు ఆర్థికంగా బలవంతులను చేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనన్నారు. ఎమ్మెల్యేగా ధర్మాన, ఎంపీగా తిలక్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి, శోభన్‌బాబు, కె.గురువులు, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: వరంవీధిలో జోరువానలోనూ ప్రచారంలో పాల్గొన్న అభిమానులు



శ్రీకాకుళం క్రైమ్: పెద్దపాడు ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: బలగలో మంత్రి ధర్మాన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇంటింటా ప్రచారంలో తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్



గూనపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎం.వి. పద్మావతి



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఎన్నికల ప్రచారంలో ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

వైద్యుడి ఔదార్యం

శ్రీకాకుళం కల్చరల్: పసిపాపను ప్రాణాపాయం నుంచి కాపాడేందుకు ఆ వైద్యుడే ముందుకు వచ్చి రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. స్థానిక ఎ–1 వైద్యశాలలో చికిత్స పొందుతున్న పసిపాప మౌనికకు ఏబీ పాజిటివ్ 50వేల ప్లేట్‌లెట్స్ అవసరమయ్యాయి. విషయం తెలుసుకున్న అదే ఆస్పత్రి డాక్టర్ మూల వెంకటరావు ముందుకొచ్చి రెడ్‌క్రాస్ వైద్యకేంద్రంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు మాట్లాడుతూ చిన్నారిని కాపాడేందుకు వైద్యుడే ముందుకు వచ్చి రక్తదానం గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో ధర్మశాస్తా సన్నిధానం ట్రస్టు అధ్యక్షుడు బరాటం సంతోష్, ఉపాధ్యక్షుడు పాలకొండ ప్రశాంత్, జేసీఐ శ్రీకాకుళం మెయిన్ ఉపాధ్యక్షుడు ఉర్లాం శివతేజ, మదర్స్ లవ్ ఫౌండర్ సుప్రజా రౌత్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఉమాశంకర్, జి.పవన్‌కుమార్ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న డాక్టర్ వెంకటరావు